మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

ఓటు చోరీ బట్టబయలు

బాబు చీకటి గెలుపు గుట్టురట్టు చేసిన ద రిపోర్టర్స్ కలెక్టివ్

2024 ఎన్నికల్లో ఓటుచోరీపై కుప్పలుతెప్పలుగా వెలుగుచూస్తున్న ఆధారాలు

the reporters' collective

- ఓటర్ల గణాంకాల్లో అడుగడుగునా మాయాజాలం
- చిత్తూరు లోక్ సభ, అసెంబ్లీ పోలింగ్‌లో అక్రమాలు వెలుగులోకి..
- సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్ల సంఖ్య 56,067గా ఈసీఐ రికార్డుల్లో నమోదు
- లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సీట్లలో 6 గంటలకు క్యూలో ఓటర్లు కేవలం 24, 596 మందిగా నమోదు
- ఒకే బూత్.. ఒకే క్యూ.. ఒకే ఎన్నికలు.. అయినా 31 వేలకు పైగా తేడా ఎందుకు?
- ఓటు చోరీపై పరకాల ప్రభాకర్ తదితరుల విశ్లేషణలను మరింత బలపరుస్తున్న తాజా పరిశోధనలు
- ప్రజాభిప్రాయానికి, ప్రజాస్వామ్యానికి సమాధి కట్టిన బాబు అండ్ కో
- దాని కొనసాగింపే స్థానిక సంస్థల ఎన్నికల్లో అరాచకాలు
- ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా దౌర్జన్యకాండ కొనసాగిస్తామన్న బరితెగింపు





చంద్రబాబు ఓటు చోరీ పాపం పండేరోజులు దగ్గరకొస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి, ప్రజాభిప్రాయానికి చంద్రబాబు అండ్ కో సమాధి కట్టి అడ్డదారిలో అందలం ఎక్కిన విషయాన్ని రూఢీ చేస్తూ.. ఓటు చోరీకి సంబంధించిన నిజాలు ఒక్కొకటీ బట్టబయలవుతున్నాయి. తాజాగా ద రిపోర్టర్స్ కలెక్టివ్ అనే సంస్థ జరిపిన పరిశోధనలోనూ విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి.

పోలింగ్ ముగిసిన తర్వాత మొదలైన బాబు శకుని మాయ

2024 మే 13వ తేదీ పోలింగ్ సమయం 5 గంటలకు ముగిస్తే.. ఆ తర్వాతే చంద్రబాబు అండ్ కో శకుని మాయా క్రీడ మొదలైంది. అర్ధరాత్రి దాటే వరకు సాగిన పోలింగ్‌లో ప్రపంచ రికార్డులను తలదన్నే కృత్రిమ రికార్డులను సృష్టించారు. ఏకంగా ప్రజాస్వామ్యాన్నే రిగ్గింగ్ చేసి అసాధారణ పోలింగ్ శాతాన్ని నమోదు చేయించారు. సాయంత్రం 5 గంటలకు 68.04 శాతంగా నమోదైన పోలింగ్ శాతం రాత్రి 11.45 గంటలకు 76.50 శాతానికి చేరితే.. నాలుగు రోజుల తర్వాత మే 17న 80.66 శాతం నమోదైనట్లు ప్రకటించారు. వాస్తవంగా ప్రజాస్వామ్యబద్ధంగా వైయస్ జగన్, వైయస్సార్‌సీపీ విజయం సాధించాల్సిన పరిస్థితులు ఉండగా.. ఈ ఫ్యాబ్రికేటెడ్ గణాంకాలతో ఏకంగా ఫలితాలను తారుమారు చేసి చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు. ఇది ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే చీకటి అధ్యాయం. ఇలాంటి ఓటు చోరీలు దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లోనూ జరిగినా వాటన్నింటినీ బయటికి రాకుండా తొక్కిపెడుతున్నారు.

మోసం చేసి.. ఫ్యాబ్రికేటెడ్ ఫలితాలు

తాజాగా ఏపీ పోల్ పర్సంటేజీలకు సంబంధించి 'ద రిపోర్టర్స్ కలెక్టివ్' పరిశోధన సంచలన విషయాలు వెలుగులోకి తెచ్చింది. చిత్తూరు లోక్‌సభ, అసెంబ్లీ పోలింగ్‌లో అక్రమాలను బట్టబయలు చేసింది. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్ల సంఖ్య 56,067 గా ఈసీఐ రికార్డుల్లో నమోదు కాగా.. లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ సీట్లలో మాత్రం 6 గంటలకు క్యూలో ఉన్న ఓటర్లు కేవలం 24,596 మందిగా నమోదైంది. ఒకే బూత్.. ఒకే క్యూ.. ఏకకాల ఎన్నికలు.. అయినా లోక్‌సభకు, అసెంబ్లీకి ఓటర్ల సంఖ్యలో 31 వేలకు పైగా తేడా ఉంది. ఇది చిన్న పొరపాటో.. గ్రహపాటో కాదు... ఓటర్లను మోసం చేసి ప్రజాస్వామ్యానికి సమాధి కట్టి ఫ్యాబ్రికేటెడ్ ఫలితాలతో దొంగ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడమే.

- మిగతా 2-6 పేజీల్లో..

